కర్నూలు | నంద్యాల
వార్త
14 నవంబర్ , 2023 మంగళవారం పేజీలు 4

# రెండు చోరీ కేసుల నిందితుడు అరెస్ట్

- ఐరన్‌షాపు, ఆంజనేయస్వామి ఆలయ హుండీ దొంగతనాలకు పాల్పడిన నిందితుడు
- చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు



**ఆదోనిటౌన్, నవంబర్13, ప్రభాతవార్త;** సిరుగుప్ప చెక్‌పోస్టు వద్ద ఐరన్‌షాపు, పంజరాపోల్ ఆంజనేయస్వామి ఆలయ హుండీ దొంగతనాల కేసుకు సంబంధించి నిందితుడిని అరెస్టు చేసినట్లు ఆదోని వన్‌టౌన్ సీఐ విక్రమసింహ తెలిపారు. ఈ మేరకు ఆదివారం నిందితుడి వివరాలను విలేకరుల సమావేశంలో సీఐ వివరించారు. ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో రాబడిన సమాచారం మేకు ఆదోని పట్టణంలోని బాలకొలను గుడి వద్ద సిబ్బంది సాయంతో వేచి ఉండగా ఒక మగ వ్యక్తి చేతిలో ఒక సంచితో అనుమానస్పదంగా కనపడగా అతడిని పట్టుకొని విచారించగా ఈ సంవత్సరం మే నెలలో సిరుగుప్ప చెక్‌పోస్టు వద్ద గల ఇమ్రాన్ ఐరన్‌షాపులో రూ.1.20 లక్షలు దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నాడన్నారు. అలాగే జూన్ నెలలో పంజరాపోల్‌లోని ఆంజనేయస్వామి గుడిలోని హుండీ పగలగొట్టి, అందులోని రూ.6 వేలను, స్వామివారి 15 తులాల వెండి చాతికవచం, కన్నులు, పాదాలను దొంగతనం చేసినట్లుగా అంగీకరించాడన్నారు. అతడివద్ద ఉన్న స్వామి వారి వెండి వస్తువులు, రూ.1.10 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ దొంగతనానికి పాల్పడింది ఆదోని పట్టణం బోయగేరికి చెందిన బోయ నరసింములను చెప్పారు. సదరు వ్యక్తిని బాలకొలను గుడి వద్ద అరెస్టు చేసినట్లు చెప్పారు. అతని వద్ద నుంచి పై వస్తువులను, డబ్బును స్వాధీనం చేసుకు న్నట్లు చెప్పారు. అనంతరం జుడిషియల్ కస్టడీకి తరలించినట్లు చెప్పారు. చాకచక్యంగా పట్టుకున్నందుకు పోలీసు సిబ్బం దిని సీఐ అభినందించారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ మద్దిలేటి, సిబ్బంది రంగస్వామి, లక్ష్మణ్, సుధీర్, ముస్తాక్, అశోక్‌లు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో..
## విద్యార్థినీల నీటి కష్టాలు..!

**పత్తికొండ, నవంబరు 13, ప్రభాతవార్త :** పట్టణ సమీపంలో ఉన్న చక్రాల రోడ్డులో అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీలు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని విద్యార్థినీల తల్లి దండ్రులు మండిపడుతున్నారు. ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి గురుకుల పాఠశాలలో విద్యార్థినీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది. అయితే పట్టణంలోని గురుకుల పాఠశాలలో మాత్రం విద్యార్థినీలకు తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతుండడం చూసి విద్యార్థినీల తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ విషయమై విద్యార్థినీల తల్లిదండ్రులు ప్రిన్సిపల్, సిబ్బందిని అడిగేందుకు ప్రయత్నించగా విద్యార్థినీలు తల్లిదండ్రులను చెప్పొద్దని అడ్డుకున్నారు. మీరు ఇప్పుడు ప్రిన్సిపల్, సిబ్బందిని ప్రశ్నిస్తే మీరు వెళ్లిన తర్వాత తమను భయాందోళనకు గురిచేస్తారని విద్యార్థినీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తల్లి దండ్రులు తెలిపారు. గురుకుల పాఠశాలలో 591మంది విద్యార్థినీలు ఉన్నారని అయితే పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థినీలకు తాగునీరు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని గురుకుల పాఠశాలలో నీటి సౌకర్యం కల్పించాలని విద్యార్థినీల తల్లిదండ్రులు కోరుతున్నారు.




# కమనీయం.. కార్తీకం..!

- ఉల్లాసానికి..ఉత్తేజానికి ప్రతీక..కార్తీక మాసం..
- కార్తీక దీపం..క్రాంతి స్వరూపం..
- ఈ నెలంతా పవిత్రమైనదే..శివ, కేశవులకు ప్రీతిపాత్రం..
- శైవ, వైష్ణవ ఆలయాలకు ఆధ్యాత్మిక శోభ..
- 30 రోజుల పాటు దీపారాధన..
- నేటి నుండి కార్తీక మాసం...

కోసిగి, ప్రభాతవార్త :

"మహిమాన్వితమైన కార్తీక మాసం ఎంతో పవిత్రం..శుభకరం..ఈ కార్తీకమాసం చాంద్రమానం ప్రకారం ఎనిమిదో మాసం. శరదృతువులలో రెండోవది.. పౌర్ణమి నాడు చంద్రుడు కృత్తికా నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండడం వల్ల ఈ మాసానికి కార్తీకమనే పేరు వచ్చినట్లు పురోహితులు తెలుపుతున్నారు. హరిహరాదులకు ప్రీతికరమైన ఈ మాసంలో భక్తులంతా కఠిన నిష్టతో చేపట్టే నోములకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ మాసంలో పాడ్యమి, చవితి, పౌర్ణమి, చతుర్ధశి, ఏకాదశి, ద్వాదశి తిధులలో శివపార్వతుల అనుగ్రహం కోసం భక్తులు విశేష పూజలు చేస్తుంటారు"..

• వివరాలు 2లో



## శ్రీశైలంలో నేటి నుండి కార్తికమాసోత్సవాలు..!

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్13, ప్రబాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో నేటి నుండి కార్తికమాసోత్సవాలు ప్రారంభంకానున్నాయి. కాగా నవంబర్ 14 నుండి మొదలుకోని డిసెంబర్ 12 వరకు కార్తికమాసోత్సవాలు జరుగనున్నాయి. ఈక్రమంలోనే రద్ది రోజుల్లో స్వామివార్ల స్పర్శదర్శనం నిలుపుదల చేసి అలంకార దర్శనానికి మాత్రమే అవకాశం ఉంటుంది. సాదరణ రోజులలో నిర్ధిష్టవేళలో నాలుగు విడుతలుగా స్వామివార్ల దర్శనానికి అవకాశం ఉంటుంది. ఈ కార్తికమాసోత్సవాల నిర్వహణకు వివిద ఏర్పాట్లు చేయబడ్డాయి. భక్తులకు వసతి, మంచినీరు, సౌకర్యవంతమైన దర్శనం, ప్రసాదాల విక్రయం, అన్నప్రసాదా వితరణ, పారిశుధ్యం, కారి _కసోమవారాలలో లక్షదీపోత్సవం, పుష్కరిణీ హారతి, నవంబర్ 26న సాయంకాలం పౌర్ణమి ఘడియలలో పుణ్యనదిహారతీ, జ్వాలతోరణం మరియు లక్షదీపోత్సవం, పుష్కరిణీ హారతీ మొదలైన కార్యక్రమాలకు సంబందించి పలు ఏర్పాటు చేయబడ్డాయి. భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం అదికారులు ప్రత్యేక శ్రద్ద కనబరచి ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలు చేప్పట్టారు.



# దేవ నగరు తాగు నీటి కష్టాలు.. ఏ దేవుడు తీరుస్తారు..!?

**నంద్యాల, నవంబరు 13, ప్రభాతవార్తప్రతినిధి :** జిల్లా కేంద్రమైన నంద్యాలల్లో వేసవి రాక ముందే తాగు నీటి కష్టాలు మొదలు అయ్యాని దేవ నగరు వాసులు అంటున్నారు. మా దేవనగరు కష్టాలు దేవుడికి చెబుదామంటే అయన కనిపించడాయే అక్కడ ఉన్న మున్సుపాల్టి వారికి సమస్యచెప్పాలిఅయితే సమస్యయే వారే అయితే ఇక ఎవరికి మా గోడును చెప్పాలంటు మహిళలు అంటున్నారు. ప్రతి ఏడాది దేవనగరులో ఇదే కష్టాలు అనుభవిస్తున్నారు. ఏటా వేసవి రాక ముందే ఇక్కడ తాగు నీటి కష్టాలు మొదలు కావడము పరిపాటి అయింది. నీరు ఉన్నా కూడా రెండు, మూడు రోజులకు ఒక మారు తాగునీరు వస్తుందని మహిళలు అంటున్నారు.



దేవనగరు అంటే తాగు నీటి కష్టాలకు కేరాఫ్ అడ్రసుగా మారింది. నీరు ఉన్న కూడా ఏ అర్ధరాత్రో, రాత్రి 2,3గంటల సమయంలో నీరు వదలుతున్నారని చెబుతున్నారు. గత నాల్గు రోజులుగా సాయిబాబా నగరులో పైపు లైను పగిలి పోవడముతో ఇక్కడి కష్టాలు ప్రారంభమైనాయని అంటున్నారు. నాల్గు రోజులు క్రితము పైపు లైను పగిలి పోతే సోమవారము రాత్రి ఒక్క ట్యాంకరుతో నీటిని అక్కడకు తీసుకుని రావడము అ నీటి కోసం మహిళలు ఒకరిపై ఒకరు పడటముతో పరిస్థితి ఎలా ఉంటుందో చూడండి. రెండు నగరాలు కలిసిసే చోట పైపు లైను పగిలితే నాల్గు రోజులు దాటిన కూడా నేటికి దానిని మరమ్మత్తు చేయక పోవడము చాలా బాదాకరమని అంటున్నారు. ఏదైన సమస్య వస్తే వెంటనే స్పందిస్తామని గొప్పలు చెబుతున్న నాయకులకు నాల్గు రోజులుగా తాగు నీటి కష్టాలు పడుతున్నా పట్టించుకోక పోవడము ఎంతో దురదుష్టకరమో మీకు అర్థము అవుతుంది.



## టి.డి.పి. నుండి భారీగా వైకాపాలో చేరిక..



**వెలుగోడు, నవంబర్ 13, ప్రభాతవార్త:** పట్టణంలోని తెలుగుదేశం నాయకులు ఏజాస్ హుశ్శేన్‌తో పాటు దాదాపు 25 కుటుంబాలు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో సోమవారం వైకాపాలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టిడిపిని వీడి వైసిపిలో చేరుతున్నట్లుగా వారు తెలిపారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీమఠంలో ఘనంగా..
## నరక చతుర్దశి వేడుకలు..!

- మూలరాములకు పీఠాధిపతి ప్రత్యేక పూజలు
- గోపూజ చేసిన పీఠాధిపతి
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మంత్రాలయం, నవంబర్ 13, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో నరక చతుర్దశి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారికి వేకువ జామునుండే సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయర పాదపూజ, అష్టోదకం, కనాకాభిషేకం, పల్లకిసేవ తదితర పూజలు నిర్వహించారు. అనంతరం కార్తీక మంగళ హారతిచేశారు. మూలరాములతో పాటు అన్ని బృందావనాలకు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి తైల అభ్యంగన స్నానంతులసి పూజ, గోపూజ వివిధ రకాల పూజలు చేశారు. శ్రీమఠం ఊంజల మంటపంలో ప్రత్యేక నారీకృత నీరాజనం, తైల అభ్యంగనం చేశారు. ఈ వేడుకల్లోపాల్గొన్న భక్తులకు పీఠాధిపతి అనుగ్రహ సందేశం ఇచ్చారు. నరక చతుర్దశి ప్రత్యేకతను భక్తులకు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఏపినుండే కాక తెలంగాణ, కరా ్ణటక, మహారాష్ట్ర, తమిళనా డు తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు. తరలి వచ్చిన భక్తులను పీఠాధిపతి ఫల, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, పిఆర్‌ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.



# 'శృతిమించిన సోషల్ మీడియా పోస్టులు ..!'

- వ్యక్తిగతాలకు దారితీసిన సోషల్ మీడియా ప్రచారం ..
- మందా విజయ్‌పై ఎమ్మార్పీస్ కార్యకర్తలు, మహిళల దాడి
- టిడిపి నేతపై దాడి అంటూ ఖండించిన మాజీ ఎమ్మెల్యే బీసీ
- రాజకీయ రంగుతో కొలిమిగుండ్లలో ఉద్రిక్తత ..

2లో



**కొలిమిగుండ్ల, నవంబరు 13, ప్రభాతవార్త** ఇటీవలి కాలంలో సోషల్ మీడియాపై ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో సోషల్ మీడియా ప్రచారం తీవ్ర వివాదాలకు కారణమవుతోంది. ఒకప్పుడు పార్టీల ప్రచారాల కోసం, రాష్ట్ర, పట్టణ స్థాయికే పరిమితమైన సోషల్ మీడియా నేడు గ్రామీణ ప్రాంతాలకు పాకింది. సోషల్ మీడియా వ్యక్తిగత దూషణలకు వేదికవుతుండడంతో గొడవలకు కారణమవుతోంది. మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో ఎమ్మార్పీస్‌కు చెందిన రెండు కుటుంబాల వారు సోషల్ మీడియా వేదికగా పరస్పర ఆరోపణలు చేసుకోవడం, అది కాస్తా వక్తిగత జీవితాలకు భంగం కలిగేలా మారడంతో దాడులకు కారణమయ్యింది. ఆదివారం కొలిమిగుండ్లకు చెందిన మందా విజయ్‌పై అదే గ్రామానికి చెందిన కొందరు ఎమ్మార్పీస్ కార్యకర్తలు, మహిళలు తమపై, తమ కుటుంబ సభ్యులను ఎందుకు వ్యక్తిగతంగా అవమానిస్తున్నావంటూ దాడి చేశారు. దాడి చేసుకుంటూ స్టేషన్‌లో అప్పగిస్తామని చెప్పి, ఎస్సీ కాలనీ నుండి స్టేషన్ వరకు తీసుక వెళ్లారు. ఈఘటన మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మందావిజయ్ ఎమ్మార్పీస్ కార్యకర్తతో పాటు మండల తెలుగు యువత అధికార ప్రతినిధి కావడంతో ఇది రాజకీయ రంగు పులుముకుంది.

## ఉరి వేసుకొని బాలిక.. ఆత్మహత్య..!

**నందికొట్కూరు, నవంబర్ 13, ప్రభాతవార్త:** పట్టణంలోని పగిడ్యాల బైరెడ్డినగర్‌లో ఓ బాలిక అత్మహత్యకు పాల్పడిన సంఘటన. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. బైరెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న బోయ చిన్నరాముడు, బోయ రమణమ్మల రెండవ కుమార్తె పగిడ్యాల మోడల్ స్కూల్ నందు ఆరవ తరగతి చదువుతున్నదని సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈ సంఘటనకు పాల్పడినట్లుగా పట్టణ సి.ఐ.జి. ప్రకాష్‌కుమార్ తెలిపారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

# అధికారుల తీరుపై అసంతృప్తి..!

: బాణసంచా దుకాణాల ఏర్పాటులో అక్రమార్కులకే మద్దతు
: స్పెషల్ కేసు పేరుతో నిబంధనలు ఉల్లంఘన
: ప్రజల్లో చులకన అయిన ఉన్నతాధికారులు

2లో

దీపావళి బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసే విషయంలో అధికారుల తీరు పట్ల ప్రజల్లో అసంతృప్తి వచ్చింది. సదరు దుకాణాల అసోసియేషన్ నాయకులు నిబంధనలు మీరి అక్రమంగా దుకాణాలు ఏర్పాటు చేస్తామని డబ్బు వసూలు చేశారు. అక్రమార్కులను దండించాల్సిన అధికారులు రాజకీయ ఒత్తిళ్లతో అక్రమార్కుల అక్రమాలను గెలిపించారని ప్రజలు విమర్శిస్తున్నారు. బాణసంచా దుకాణాల ఏర్పాటులో నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేశారని అసోసియేషన్ నాయకులు మొదట విమర్శల పాలయ్యారు...

**కర్నూలు, నవంబర్ 13, ప్రభాతవార్త :** తర్వాత అసోసియేషన్ నాయకులకు రాజకీయ నాయకులు అండగా ఉన్నారంటూ నాయకులు విమర్శల పాలయ్యారు... చివరకు అదే అక్రమార్కుల అక్రమాలను ఖండించకుండా అక్రమాలకు మద్దతు ఇచ్చారన్న కోణంలో ఉన్నతాధికారులు అబాసుపాల య్యారు. ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వాధికారుల వైఫల్యాలపై ప్రజల్లో చర్చ జరుగడం.. అసంతృప్తి రావడం ప్రభుత్వానికి మంచిది కాదు. కర్నూలు జిల్లా కేంద్రంలో దీపావళి బాణసంచా దుకాణాల ఏర్పాటుకు సంబంధించి అక్రమాలు జరిగాయి. ఎస్టీ బీసీ కళాశాల మైదానంలో విస్తీర్ణం, ఇతర సౌఖర్యాల దృష్ట్యా నిబంధనల మేరకు రెండు క్లస్టర్లను ఏర్పాటు చేశారు. ఒక్కో క్లస్టర్‌కు 50 దుకాణాలు మాత్రమే ఏర్పాటు చేయాలి. ఆ విధంగా రెండు క్లస్టర్లకు 100 దుకాణాలు మాత్రమే ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే అసోసియేషన్ నాయకులు 107 దుకాణాలు ఏర్పాటు చేస్తామని వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేశారు. షాపుల ఏర్పాటుకు అయ్యే ఖర్చు పేరుతో రూ.34000 వసూలు చేయగా... కొందరి వద్ద అదనంగా రూ.30 నుంచి రూ.40 వేల రూపాయలు వసూలు చేసినట్లు విమర్శలు ఉన్నాయి. కాగా ప్రభుత్వ నిబంధనల మేరకు 100 దుకాణాలు మాత్రమే ఏర్పాటు చేయాలంటూ కలెక్టర్ ఆదేశించారంటూ అధికారులు కేవలం 100 దుకాణాలు మాత్రమే ఏర్పాటు చేయించారు. దీంతో నాయకులు 100 దుకాణాల కన్నా అదనంగా తీసుకున్న ఏడు దుకాణాల విషయం వివాదంగా మారింది. దీంతో నిబంధనలు మీరి వారికి దుకాణాలు కేటాయిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. కలెక్టర్‌తో తమ నాయకులు మాట్లాడుతున్నారంటూ ఒక రోజు కాలయాపణ చేశారు. మొదట్లో అధికారులు మాత్రం చాలా సిన్సియర్‌గా నిబంధనల ప్రకారం 100 దుకాణాలు మాత్రమే కేటాయించారు. దీంతో అధికారుల పనితీరుకు అభినందనలు వచ్చాయి. అయితే చివరకు నిబంధనలు పక్కనపెట్టి 100 దుకాణాల కన్నా అదనంగా ఏడు దుకాణాలకు అనుమతి ఇవ్వడంతో ప్రజల్లో చులకన భావం వచ్చింది.

రాష్ట్రవ్యాప్తంగా సదరు నిబంధనల మేరకు కేవలం 100 దుకాణాలు మాత్రమే కేటాయించాలి. అంతకుమించి కేటాయించాల్సి వస్తే మరో ప్రాంతంలో కేటాయించాలి. కానీ కర్నూల్లో మాత్రం రాజకీయ నాయకుల ఒత్తిళ్ల మేరకు 107 దుకాణాలు ఏర్పాటుకు అనుమతించారు. అధికారులు రాజకీయ నాయకుల వత్తిళ్లకు తలగ్గోరని బహిరంగ చర్చ జరుగుతుంది. ఇదే అధికారులు సిన్సియారిటీ అనే మాట పక్కన పెట్టి మొదట్లోనే నాయకులకు వత్తాసు పలికి ఉంటే ప్రజల్లో ఇంత చర్చ జరిగేది కాదు. మొదట్లో మేకపోతు గాంబీర్యం చూపించి సిన్సియారిటీకి మారుపేరుగా వ్యవహరించారు. చివరకు మేము సాధారణ అధికారులకు అతీతులం కాదు... మేము కూడా సాధారణ అధికారులమే

# గ్రామంలో.. బుక్‌కీపర్ హవా..!?

: స్త్రీనిధి, సున్నవడ్డీ రుణాలు లెక్క ఎక్కడా
: పొదుపు మహిళలకు ఇచ్చే రుణాలలో గోల్‌మాల్
: ఈ అవినీతి బాగోతంలో ఎవరి వాట ఎంతా..!?

2లో



గ్రామీణ ప్రాంతాలలో పొదుపు మహిళలకు రుణాలు ఇప్పించే క్రమంలో కొందరు బుక్ కీపరులు అవినీతికి పాల్పడుతున్నట్లు పెద్దఎత్తున్న విమర్శలు వెలువడుతున్నాయి. వైఎస్సార్ అసరా పథకం, స్త్రీనిధి డబ్బులు, ఇతర ప్రభుత్వ అమలు చేసే సంక్షేమ పథకాలలో భారీస్థాయిలో అవినీతి జరిగిందనే విమర్శలు పెద్దఎత్తున్న వినిపిస్తున్నాయి.

**ఆత్మకూరు నవంబర్13, ప్రభాతవార్త:** ఇదంతా కేవలం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామ ఓ బుక్‌కీపరు చేస్తున్న అవినీతి బాగోతంపై పొదుపు గ్రూపుల సభ్యురాలు, లీడర్లు, గ్రామస్తులు ఇచ్చిన సమాచారం ఇలా ఉన్నాయి.. గ్రామంలో మొత్తం 90కి పైగా పొదుపు గ్రూపులు ఉన్నాయి. ఈ గ్రూపులకు ముగ్గురు బుక్‌కీపర్లు ఉన్నట్లు తెలిసింది. మొత్తం మూడు గ్రామైఖ్య సంఘాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పొదుపు మహిళలకు ఇచ్చే వైఎస్సార్ అసరా సున్నవడ్డీ మూడు విడతలు రావడం జరిగింది. అయితే ముందుగా సచివాలయాల పరిధిలో ఏ గ్రూపుకు ఎంత వచ్చిందనే వివరాలను నోటీష్ బొర్డులో అంటించాల్సి ఉంది. అయితే గ్రామంలో ఉన్న పొదుపు సంఘాల గ్రూపులపై ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బుక్‌కీపరే గ్రామంలో హావా నడిపిస్తూ అధికార పార్టీ అండదండలు మరో వైపు అధికారుల అండదండలు ఉండడంతో ఈ బుక్ కీపరు చేసిన పనికి ఏకంగా పొదుపు సంఘాల మహిళలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్త్రీనిధి సంఘాలలో డబ్బులు పెండింగ్ ఉన్నప్పటికి అది సకాలంలో సమైఖ్యకు చెల్లించాల్సిన్నప్పటికి కేవలం తాత్కాలికంగా కొంత మందితోనే కట్టించిన్నట్లు తెలసింది. మరి కొంత మంది కట్టకపోవడంతో ఆ అప్పు మొండి బకాయిల క్రింద బుక్ కీపరు చూసున్నట్లు సమాచారం. మరో వైపు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ బుక్ కీపరుపై సంబందించిన శాఖ అధికారులకు పర్సింటేజ్ ఎంత ఉందని కొందరు పొదుపు మహిళలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో బుక్ కీపర్లు చేసే అవినీతి అక్రమాలపై సంబందించిన శాఖ అధికారులు అన్ని విదాలుగా చూడవలసి ఉంది. ప్రతి సంవత్సరం పొదుపు రుణాలపై బ్యాంకు అధికారులతో చర్చించి అప్పు తీరిన వెంటనే రుణాలు ఇప్పించే విదంగా మళ్లీ అధికారులు, బుక్ కీపరులు కలసి పొదుపు మహిళలకు రుణాలు ఇచ్చే విదంగా చేస్తారు. నాలుగేళ్ళ నుంచి గ్రామంలో ఓ గ్రామైఖ్య సంఘానికి సంబందించిన..

# కమనీయం..కార్తీకం..!

(తరువాయి)

"శైవ సంప్రదాయాన్ని అనుసరించే వారెక్కువగా శివపూజలు నిర్వహిస్తారు. వైష్ణవ సంప్రదాయంలో నడుచుకునే వారు విష్ణు ప్రతిరూప ఆలయాల బాటపడుతారు..మరి శివ, కేశవులిద్దరు కలిసి పూజలందుకునే సందర్భం ఏదైనా ఉందా అంటే అదే కార్తీక మాసం. ఈ నెల 14వ తేది నుంచి 30 రోజుల పాటు శివుడికి, విష్ణువుకు నిష్టతో పూజలు చేస్తారు. అందుకే ఈ మాసంలో శైవ, వైష్ణవ ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతాయి.. ఈ మాసంలో 30 రోజులు దీపారాధన ప్రత్యేకం. దీపారాధన చేయడం ద్వారా భక్తులు పుణ్యాన్ని ఆశిస్తారు. జిల్లాలోని ఆలయాలు దీపకాంతులతో శోభిల్లనున్నాయి..దైవ నామస్మరణలతో జిల్లా పులకరించనుంది..

**శివ, కేశవులకు ప్రీతిపాత్రం:**

ఆషాడ మాసంలో యోగనిద్రలో పవళించిన శ్రీ మహావిష్ణువును ఈ కార్తీకమాసంలో తులసీద ళాలతో పూజిస్తారు.. పరమ శివుడికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, బిల్వపత్రాలతో పూజలు నిర్వహిస్తారు. "ఓం నమో భగవతే రుద్రయా.. నమస్తే రుద్రయా..స్తవ ఉత్తోత ఇష్టేయే నమహా:" అంటూ లింగాకార భోళా శంకరుడికి అభిషేకాలు చేస్తారు.. ఇందులో పంచామృతాభిషేకం శ్రేష్టమైనది. కార్తీక పౌర్ణమినాడు కొందరు ప్రత్యేకంగా కేదరేశ్వర వ్రతం చేసారు. నదులు, చెరువుల్లో స్నానం ఆచరిస్తారు. ఉసిరిక పూజలు, వనభోజనాలు, ఉపవాసం చేయడం, యమధర్మరాజు ప్రీత్యార్థం కార్తీక దీపాలు వెలిగించడం ఈ మాసంలోనే సాగుతుంటాయి..ఈ మాసం ఉల్లాసానికి, ఉత్తేజానికి ప్రతీక..యోగానికి, ధ్యానానికి మహోత్తరమై మాసం..

**కార్తీక మాసం విశిష్టత:**

హిందువులందరూ కార్తీక మాసాన్ని అత్యంత పవిత్రమైందిగా విశ్వసిస్తారు. ఈ మాసంకు ఉన్న విశిష్టత దేనికీ లేదు. ఈ మాసంలో కార్తీక పౌర్ణమి ఎంతో ప్రాధాన్యం ఉన్న రోజు.. వైష్ణవ సంబంధ పండుగలు వైష్ణవ ఆలయాల్లో, శైవ సంబంధమైన ఉత్సవాలు శివాలయాల్లో జరగడం సర్వ సాధారణం. ఆ బేధాలు లేకుండా శివ, కేశవులను ఒకే రీతిన అర్చన చేయడం కార్తీక పౌర్ణమి ప్రత్యేకత, పౌర్ణమి రోజున ఉసిరిక దానం చేయడం ద్వారా దారిద్ర్యం తొలగిపోతుందని భక్తులు విశ్వసిస్తారు. పౌర్ణమి రోజున లింగాకార శివునికి అభిషేకం చేయడం వల్ల ఆయుస్సు పెరుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజు లలితాదేవిని సహస్ర నామాలతో పూజిస్తే సకల ఐశ్వర్యాలు లభిస్తాయి. కార్తీకపౌర్ణమి రోజున తులసీ కోటలో తులసీ మొక్కతో పాటు ఉసిరి కొమ్మ పెట్టి, తులసీ చెట్టు పక్కన రాధాసమేత కృష్ణుడి పటాన్ని పెట్టి పూజిస్తే పెళ్లికాని వారికి వివాహయోగం కలుగుతుందని పెద్దలు చెబుతారు. ఉదయాన్నే లేవడం. స్నానాలు చేయడం క్రమ శిక్షణగా మారుతుంది..

**తులసీ కళ్యాణం:** కార్తీక మాసంలో తులసీ కళ్యాణం జరపడం విశేషం.. తులసీదేవి జన్మదినం కార్తీకపౌర్ణమి..ఈ రోజు లక్ష్మీదేవి అంశ అయిన తులసీ మొక్క వివాహం మహావిష్ణు రూపమైన అశ్వత్థవృక్షంతో జరపడం సంప్రదాయం..(కొన్ని ప్రాంతాలలో ఉసిరిక కొమ్మ, చెరకుగడను కూడా అశ్వత్థా వృక్షానికి మారుగా వాడుతుంటారు). జన్మలో ఒకసారైనా ఈ కళ్యాణం చూసి తీరాలని పెద్దలు చెబుతారు..

శివ పూజలే ప్రత్యేకం:-

కార్తీక మాసంలో ప్రతి సోమవారం శివుడి ఆరాధన విశిష్ట ఫలితాన్ని ఇస్తుందని పండితులు చెబుతున్నారు. నవంబరు 23న ఏకాదశి నాడు సత్యనారాయణ వ్రతం, 24న ద్వాదశి రోజు తులసీ పూజ చేస్తే ధన ప్రాప్తి, సమస్త సౌభాగ్యాలు సిద్ధిస్తాయని ప్రతీతి. 26న కార్తీక చతుర్దశి(వైకుంఠ చతుర్థశి) నాడు 365 దీపాలు వెలిగించి పూజలు చేస్తే ఏడాది పాటు చేసిన పూజా ఫలం సిద్ధిస్తుందట. ఇక 27వ తేది కార్తీకపౌర్ణమి నాడు శివాలయం ఎదుట దీపారాధన చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని చెబుతున్నారు. ఆరుద్ర నక్షత్రం రోజున, సోమవారం నాడు కార్తీక పున్నమి నాడు రుద్రాభిషేకం చేసి బిల్వదళాలతోనూ, రుద్రాక్షాలతోనూ పూజించిన వారికి అత్యంత సౌభాగ్యాలు సిద్ధిసా ్తయని కార్తీక పురాణం చెబుతోంది..

**దీపారాధన:** కార్తీక మాసంలో దీపారాధన చేయడం మహా మహోన్నతమైనది. శివాలయాల్లో లేదా గృహంలోనైనా తెల్లవారుజామున లేదా సాయంకాలంలో దీపారాధన చేస్తే దైవానుగ్రహం లభిస్తుంది. ఎవరైనా సరే కార్తీకమాసంలో తెలిసి లేదా తెలియకుండా ఎక్కడైనా దీపం పెట్టినా వారి సర్వ విధ పాపాలు హరిస్తాయని పురాణాల కథనం.. జ్ఞానం, మోక్షం, ఐహాన శ్రేయస్సు, శుభ ఫలితాలు కలుగుతాయని, కార్తీక దీప దానం వల్ల నరక ప్రాప్తి నివారణ కలుగుతుందని భక్తుల విశ్వాసం. స్త్రీలకు విశేష ఫలప్రదం, బంగారు, దీపం, నవధాన్యాలు, అన్నం, మంచినూనె వంటి వాటిలో దేనిని దానం ఇచ్చినా ఐదోతనం బలంగా ఉంటుందని మహిళలు ప్రగాఢంగా విశ్వాసిస్తారు. ఇదే నెలలో వన భోజనాలు జరుగుతాయి. ఉసిరిక లేదా ఇతర చెట్ల కిందైనా భోజనం చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిదంటారు. అంతేకాదు వేకువజామునే ఆచరించే చన్నీటి స్నానం వెనుక కూడా ఆరోగ్య సూత్రం దాగి ఉంది. ఉదయాన్నే కురిసే మంచులో, తొలిజాములో చేసే పూజాధికాలతో జీవనాడులు ఉత్తేజితమవుతాయని వైద్యులు తెలుపుతున్నారు..

**దీపం..దోష నివారణ:** కార్తీకపౌర్ణమి నాడు దీపాలు వెలిగించడం ద్వారా కొన్ని రకాల దోషాలను నివారించుకోవచ్చనని కార్తీక పురాణం చెబుతోంది. రాహు దోషం తొలగిపోవాలంటే 21 దీపాలు, శని దోషం పోవాలంటే 9 దీపాలను వెలిగించాలని పండితులు చెబుతున్నారు. అలాగే గురు దోషానికి 33, దుర్గాదేవికి 9, ఈశ్వరునికి 11 దీపాలు, మాంగట్యదోషానికి 21, పుత్ర దోషానికి 51, సర్పదోషానికి 48, కాలసర్ప దోషానికి కళత్ర దోషానికి 108 దీపాలను వెలిగించడం మంచిదని పురోహితుల హితోక్తులు..దీపారాధనకు దూది ఒత్తులను ఉపయోగిస్తే వంశాభివృద్ధి, శుభ ఫలితాలు చేకూరుతాయని, అరటి, తామరవత్తులను ఉపయోగిస్తే పుత్ర శాపం తొలగి పాపాలు హరిస్తాయని నమ్మకం. కార్తీక పౌర్ణమి రోజు సాయంత్రం ఆరు నుంచి తొమ్మిది గంటల మధ్య మాత్రమే మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగించాలని సూచిస్తున్నారు..

**కార్తీకదీపం..క్రాంతి స్వరూపం:**

అంధకారాన్ని ఛేదించి వెలుగును ప్రసాదించే దివ్య జ్ఞాన మార్గం.. అందుకే "తమసోమా జ్యోతిర్గమయ" అని వేదం ఘోషించింది.. చీకటిని తిడుతూ కూర్చునే కన్నా ఓ చిన్న వత్తిని వెలిగించాలని పెద్దలు ఎప్పుడో ఉద్బోధించారు. గురువులు చెప్పిన మాటలకు అనుగుణంగా భావి తరాలకు నేటి తరం బాటలు వేస్తోంది. మంగళవారం నుంచి ప్రారంభమయ్యే కార్తీకానికి మహిళలు సంప్రదాయాలకు పెద్దపీట వేసి స్వాగతం పలుకుతున్నారు..

# అమరవీరుల ఆశయాలే లక్ష్యంగా పోరాడుదాం

**ఆదోనిలీగల్, నవంబర్13, ప్రభాతవార్త;** సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అమరవీరుల వర్ధంతి వారోత్సవాల సందర్భంగా కర్నూలు జిల్లా ఆదోని డివిజన్‌లో అమరవీరుల వర్ధంతి సభను సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ జి.ఉరుకుందప్ప స్థూపం వద్ద జెండా ఆవిష్కరణ చేసి నివాళులు అర్పించారు. ఈ సభను ఉద్దేశించి సోమవారం పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మహేంద్ర అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమానికి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సభలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి మనెమ్మ తదితరులు పాల్గొని మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం జరుగుతున్న పోరాటంలో అనేక మంది విప్లవకారులు అమూల్యమైన ప్రాణాలను అర్పించారన్నారు. బూటకపు ఎన్‌కౌంటర్‌లో ప్రభుత్వాలు, పాలకులు ప్రయోగించిన రాజ్యహింసలో దోపిడీ ముఠాల గుండాల చేతుల్లో హత్య గావించబడిన అనేక మంది విప్లవకారులు ఈ దేశనికి ఆదర్శంగా నిలిచారన్నారు. వారి సేవలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తిరుగుబాటుకు పూనుకుంటామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అఖండ, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకప్ప, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, నాగేంద్రప్ప, జగదీష్, పీడీఎస్‌యూ నాయకులు రసూల్, మహేష్, సురేష్, హరి, షాషావలి, తర్ఫేద్‌బాషా, నాయకులు పాల్గొన్నారు.

# గ్రామంలో.. బుక్‌కీపర్ హవా..!?

**(తరువాయి)** లీడరుల సంతకాలు లేకపోయిన చెక్కుబుక్‌పై ఫ్రోజరి సంతకాలు చేసి బుక్ కీపరు వైఎస్సార్ అసరా డబ్బులు స్వహా చేయడం జరిగిందనే విమర్శలు వెలువడుతున్నాయి. మరో వైపు గ్రూపు తీర్మాణం లేకుండానే గ్రూపులో అందరు ఉన్నట్లు వారి సంతకాలు చేసిన్నట్లు గ్రూపులో ఉన్న మొదటి, రెండోవ లీడరుల ఫ్రోజరి సంతకాలతో బ్యాంకు అధికారులకే బురిడి కొట్టిస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో ఈ బుక్ కీపరుపై అందరు మహిళలు అగ్రహం వ్యక్తం చేసిన్నప్పటికి మరి కొందరు రుణాలు చెల్లించమని డబ్బులు ఇస్తే చెల్లించకుండా తన సొంత ఖర్చులకు వినియోగించుకోవడం జరుగుతుందనే విమర్శలు పొదుపు సంఘాల మహిళలు వినిపిస్తున్నారు.

ఈ విషయంపై ఏరియా కోఆర్డినేటర్ మిద్దె పుల్లయ్యను ప్రభాతవార్త వివరణ కోరగా... గ్రామంలో బుక్ కీపరు చేసిన అవినీతి అక్రమాలపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. గ్రామంలో కొన్ని గ్రూపులు స్త్రీనిధి రుణాలు కడుతున్నప్పటికి మరి కొన్ని గ్రూపులు కట్టడంలో అలసత్వం జరుగుతుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాలో బుక్ కీపరులు చేసే అవినీతి అక్రమాలపై నేరుగా పొదుపు మహిళలు పిర్యాదు చేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి విధుల నుంచి తొలగించే విదంగా చొరవ తీసుకుంటామని తెలియజేశారు.

ఎపిఎం ఉమామహేశ్వరమ్మను ప్రభాతవార్త వివరణ కోరగా... గ్రామీణ ప్రాంతాలలో బుక్ కీపరులు అవినీతి ఆరోపణలు చేసిన్నట్లు రుజువు అయితే తప్పనిసరిగ్గా విధుల నుంచి తొలగించే విదంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రస్తుతం వడ్లరామాపురం గ్రామంలో ఓ బుక్ కీపరుపై వస్తున్న అవినీతి అరోపణలు సరిదిద్దుకునే విదంగా విదులు నిర్వహిస్తున్నారని వివరించారు. ఏవైన పొదుపు మహిళల సమస్యలు ఉంటే కార్యాలయంలో మహిళలకు అందుబాటులో ఉండడం జరుగుతుందని తెలిపారు. అవినీతి అరోపణలు ఎదుర్కొంటున్న బుక్ కీపరుపై విచారణ చేసి ఉన్నతాధికారులకు సమాచారం అందించే విదంగా ముందుంటామని తెలియజేశారు.

# 'శృతిమించిన సోషల్ మీడియా పోస్టులు ..!'

(తరువాయి)

**మందా విజయ్‌పై దాడి వైసీపీ పనే – మాజీ ఎమ్మెల్యే బీసీ:** తెలుగుయువత అధికార ప్రతినిధి మందా విజయ్‌పై దాడి ఘటన తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ ఆదివారం రాత్రి కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌కు చేరుకోవడంతో, మండలంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా కోవెలకుంట్ల సిఐ రామాంజులు, కొలిమిగుండ్ల ఎస్ రమేష్‌రెడ్డిలతో సమావేశమైన బీసీ దాడికి కారణమైన వారిపై హత్యాయత్నం కేసునమోదు చేయాలని, వెంటనే అరెస్ట్‌చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధనరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎమ్మార్పీస్ నాయకులు నాగేశ్వరావు వైసీపీకి చెందిన వాడని, వైసీపీ నాయకుల ప్రోద్భలంతోనే ఇది జరిగిందని ఆరోపించారు. వైసీపీ హాయాంలో ఎవ్వరికీ రక్షణ లేకుండా పోయిందని ఒక వ్యక్తిని నడి రోడ్డుపై అర కిలోమీటరు దూరం కొట్టుకుంటూ, ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తూ తీసుకరావడం చూస్తే, అసలు వ్యవస్థలు పని చేస్తున్నాయా అనే అనుమానం కలుగుతోందని బీసీ విమర్శించారు. అసలు ప్రజాస్వామ్యం వుందా అన్న అనుమానం కలుగుతోందని బీసీ అన్నారు. మందా విజయ్ ఎదుగుదలను చూసి ఓర్వలేకే ఈ దాడులకు పాల్పడ్డారని బీసీ ఆరోపించారు. నాగేశ్వరరావు తప్పులను ఎత్తి చూపినందుకే ఈ దాడులు చేశారన్నారు. నాగేశ్వరావు, మందా విజయ్ అందరూ ఒక కులస్థులని, వారి కుల అభివృద్ది కోసం కృషి చేయకుండా ఈ దాడులు ఏమిటని ప్రశ్నించారు. నాగేశ్వరావుకు వైసీపీ ప్రభుత్వం అండగా వుందని, భవిష్యత్తులో అన్ని రోజులు ఇలాగే వుండవని బీసీ జనార్ధనరెడ్డి హెచ్చరి ంచారు. కఠినమైన కేసులు నమోదు చేసి, ఇలాంటి ఘటనలు అణచి వేయకుంటే టిడిపి చూస్తూ ఊరుకోదని అన్నారు. మందా విజయ్‌పై దాడిని న్యాయ స్థానాల దృష్టికి, మానవ హక్కుల దృష్టికి తీసుక వెళతామని బీసీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వరరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారుల తీరుపై అసంతృప్తి..!

**(తరువాయి)** అనే సందేశం వచ్చేలాగా నిబంధనలు పక్కన పెట్టి దుకాణాలు కేటాయించారు. అయితే ఇక్కడ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారుల నుంచి డబ్బు వసూలు చేసిన పరిస్థితిని పట్టించుకోకుండా కేవలం డబ్బు చెల్లించిన వ్యాపారులను మాత్రమే దృష్టిలో పెట్టుకొని స్పెషల్ కేసుగా వారికి దుకాణాలను కేటాయించామంటున్నారు. అధికారులు ఎంతటి సర్దుబాటు మాటలు మాట్లాడినా రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గారనే వాదన మాత్రం బలంగా వినిపిస్తోంది. ఈ విషయంలో అధికారులు ఇప్పటికైనా సదర అసోసియేషన్ నాయకులపై చర్యలు తీసుకుంటే బాగుంటుందని కొందరు రాజకీయ నాయకులు అంటున్నారు.

**వివరణ...** కర్నూలు ఎస్టీబీసీ కళాశాలలో రూల్స్ అతిక్రమించి 100 కన్నా ఎక్కువ దుకాణాల ఏర్పాటుకు అనుమతించడంపై ఆర్డీఓను ప్రభాతవార్త వివరణ కోరింది. ఈ విషయంలో నిబంధనలు ఉన్న మాట వాస్తవమే కానీ స్పెషల్ కేసు కింద అందంగా ఏడు దుకాణాలు కేటాయించామని ఆయన వివరణ ఇచ్చారు

# విద్యార్థుల నిర్లక్ష్యంతో చెలరేగిపోతున్న ప్రయివేట్ విద్యాసంస్థలు

**- నేషనల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**

**ఆదోనిలీగల్, నవంబర్13, ప్రభాతవార్త;** విద్యార్థుల నిర్లక్ష్యంతో కార్పొరేట్, ప్రయివేట్ విద్యా సంస్థలు చెలరేగిపోతున్నాయని, విద్యార్థి సంఘాల నాయకులను నానా దుర్భాషలాడిన నేషనల్ స్కూల్ యాజమాన్యం గోపాల్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని తెలుగునాడు విద్యార్థి సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం తెలుగునాడు విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల వద్దకు వెళ్లగా నేషనల్ స్కూల్ యాజమాన్యం గోపాల్‌రెడ్డి విద్యార్థి సంఘాల నాయకులపై దుర్భాషలాడుతూ చిందులు వేశారన్నారు. పట్టణంలోని ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా, ర్యాంక్‌ల కోసం, ఒత్తిడికి గురి చేస్తూ సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలకు నిబంధనలను గుర్తు చేస్తూ విద్యార్థులను గృహాలకు పంపే కార్యక్రమం చేపటట్టం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నేషనల్ స్కూల్‌లోని విద్యార్థులను బాయ్‌కట్ చేయిస్తున్న సందర్భంలో విద్యార్థి సంఘాల నాయకులు దుర్భాషలాడుతు, నీ కథ చూస్తా అంటూ బెదిరిస్తున్నారన్నారు. నేషనల్ స్కూల్ యాజమాన్యం గోపాల్‌రెడ్డి ఇలాంటి విద్యాసంస్థలపై ఇకనైనా విద్యాధికారులు నిర్లక్ష్యధోరణి వీడి చర్యలు తీసుకోవాలన్నారు. సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో విద్యాశాఖ కార్యాలయాల ఎదుట ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే కాటసానిని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ రాము

**బనగానపల్లె, నవంబం13, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు అవుకు మండలం రామాపురం గ్రామానికి నూతన సర్పంచ్‌గా ఎన్నికైన బందెల రాము, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువకప్పి పూలమాలలతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన హామీనెరవేర్చి అందులో భాగంగా రెండున్నర సంవత్సరాల తరువాత బందెల రామును నూతన సర్పంచ్‌గా ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. గ్రామంలో అందరు కలిసిమెలసి గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాపురం గ్రామ వైసీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రామారావు, రామచంద్రుడు, సీతయ్య, భాస్కర్‌రెడ్డి, గిరి, మధు, కనకయ్య, జయరాజు, కన్నయ్య, దేవదాసు, శ్రీరాముల కుమార్, అరుణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వాతినక్షత్ర వేడుకలు

బనగానపల్లెరూరల్, నవంబం13, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణ శివార్లలో గల రవ్వలకొండ పై వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మిసమేత పావన లక్ష్మినరసింహస్వామి ఆలయం నందు ఆదివారం స్వాతినక్షత్ర వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఇందులో భాగంగానే ఆదివారం ఉదయం శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలను ఆలయ వ్యవస్థాపకులు, ఆలయ ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు సుదూర ప్రాంతాలైన ప్రొద్దుటూరు, బెంగుళూరు, తెలంగాణ వంటి ప్రాంతాల నుంచి వచ్చి శ్రీ స్వామివారి స్వాతినక్షత్ర వేడుకల్లో పాల్గొని తరించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు బాలిశెట్టి పావన నరసింహమూర్తి అన్నదాన వితరణ గావించారు. ఈ సందర్భంగా బాలిశెట్టి పావన నరసింహమూర్తి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి మన ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి ఎంతో మంది దాతలు విరాళాలు ఇవ్వడం జరుగుతుందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా వారికి శ్రీస్వామివారి ఆశీస్సులతోపాటు వారి వారి వ్యాపారాలు అభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన ఎస్టీయూ నాయకులు

**ఆదోనిలీగల్, నవంబర్13, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో సోమవారం ఆదోని పట్టణ, మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా శాఖ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ సీనియర్ నాయకులు ఎస్.వెంకోబ అధ్యక్షతన ఆదోని తాలూకా వార్షిక కౌన్సిల్ సమావేశం, ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారిగా ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి బి.ప్రసన్నరాజు, ఎన్నికల పరిశీలకులుగా ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నాగరాజు వ్యవమరించి ఎన్నికలను నిర్వహించి, ప్రధాన కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి నివేదికలు ప్రవేశపెట్టడంతో పాటు, నూతన మండలశాఖల కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో ఎస్టీయూ ఆదోని మండలశాఖ అధ్యక్షుడిగా సి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బి.సుధాకర్‌బాబు, ఆర్థిక కార్యదర్శిగా ఎస్.షేక్షావలి, ఎస్టీయూ ఆదోని పట్టణశాఖ అధ్యక్షుడిగా కె.రవి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.భీమరాజు, ఆర్థిక కార్యదర్శిగా డి.జంబులయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన పట్టణ, మండలశాఖల ప్రధాన బాధ్యులు, జిల్లా కౌన్సిలర్లు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఆర్థిక కమిటీ సభ్యులు, తదితర మండల, పట్టణశాఖల కార్యవర్గ సభ్యులందరికీ ఉద్యమాభినందనలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే కాటసానిని షిర్డిసాయిబాబా రజతోత్సవ వేడుకలకు ఆహ్వానించిన సమితి సభ్యులు



**బనగానపల్లె, నవంబం13, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు షిర్డిసాయి సేవా సమితి సభ్యులు షిర్డిసాయిబాబా మందిరం నిర్మించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ ఆహ్వానపత్రికను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి అందించారు. ఈనెల 19వ తేదిన షిర్డిసాయిబాబా మందిరంలో అంగరంగ వైభవంగా రజతోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు శాలువకప్పి, పూలమాలలతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో షిర్డిసాయిబాబా దేవస్థానం కమిటీ అధ్యక్షులు శ్రీరామ వెంకటసుబ్రహ్మణ్యం, సెక్రటరీలు ఆలువాల సుబ్బరంగ య్యశెట్టి, గుండా రవికుమార్, ఉపాధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి, బి.మధుసూదన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలు ఇటిక్యాల నాగప్రసాద్, లక్ష్మికాంత గౌడ్, ఎస్. ప్రసాద్, ట్రెజరర్ మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోదీ మాయమాటలు నమ్మి మాదిగ సోదరులు మోసపోవద్దు

**–కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి**



**నంద్యాల, నవంబరు 13, ప్రభాతవార్తః** ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తన మాటల గారడీతో గత 10 సంవత్సరాలుగా 142 కోట్ల మంది భారతీయులను మోసగిస్తున్నారు. సుప్రీంకోర్టు పరిధిలో ఉన్న ఈ ఎస్సీ వర్గీకరణకు ఎలా కమిటీ వేస్తారని, మాదిగ సోదరులు ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఉకొట్టు వాసు తెలిపారు. మోదీది దృతరాష్ట్ర కౌగిలి అని మందకృష్ణ కౌగిళిలో నగిలిపోవద్దన్నారు. మోదీ మాటలు నమ్మి మాదిగల హక్కులను కాలరాయొద్దు అన్నారు. బిజెపి జాతీయ మాజీ అధ్యక్షులు బంగారు లక్ష్మణ్‌ను అవమానకరంగా పదవీ నుంచి దించి అనా ్యయంగా జైలుపాలుచేసిన పార్టీ బిజెపి పార్టీ అన్నారు. రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో లబ్దిపొందేందుకే మోదీ మాయ నాటకమని అరోపించారు. దళితుల అభ్యున్నతికి ఎనో ్నఅభివృది ్ధ పథకాలను అందించి అన్ని రంగాల్లో అభివృద్ధికి తోడ్పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. డా.బాబాసాహేబ్ అంబేద్కర్, దామోదర్ సంజీవయ్య, కెఆర్ నారాయణన్, బాబు జగ్జీవన్‌రాం లాంటి ఎంతో మంది దళిత నేతలకు అగ్రస్థానం కల్పించడమే కాకుండా అంజయ్యలాంటి నాయకులను ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పు కోసమే జనంలోకి - ఉపసర్పంచ్ షేక్ సోహెల్

**చాగలమర్రి, నవంబం13, ప్రభాతవార్త:** జగనన్న ప్రజా రంజక పాలన పై ప్రజా తీర్పు కోసం జనంలోకి వెలుతున్నామని చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ షేక్ సోహెల్ తెలిపారు. పట్టణంలోని 2వ సచివాలయం పరిధిలోని 6వ వార్డులో సోమవారం ఆయన ఆంధ్రప్రదేశ్‌కీ జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ఆదేశాల మేరకు తమ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ప్రజలకు కరపత్రాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మన్సూర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అబ్దుల్లా, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరగట్టు మాలమల్లేశ్వరుడికి అమావాస్య పూజలు

**హొళగుంద, నవంబరు 13, ప్రభాతవార్త**

రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కార్తీక అమావాస్య కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి విశేష పూజలు చేసి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప స్వామి, మల్లికార్జున స్వాములు మాలమల్లేశ్వర స్వామికి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, మహా మంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ప్రతి మెట్టుకు బండారు, కుంకుమ అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. మహిళలు, భక్తులతో దేవరగట్టు ప్రాంగణం కిటకిటలాడింది. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొనడంతో దేవరగట్టు ప్రాంతం కిటకిటలాడింది.

# ఘనంగా హజరత్ అల్లావలి సాహెబ్ ఉరుసు

**హొళగుంద, నవంబరు 13, ప్రభాతవార్త:**



దేవరగట్టు కొండలో ఉన్న హజరత్ అల్లావలి సాహెబ్ 17వ ఉరుసు ఉత్సవాలు సోమవారం అశేష జనవాహిని మద్య అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ముజావర్ మస్తాన్ మాట్లాడుతూ హజరత్ అల్లావలి సాహెబ్ కొలిచే వారికి కొంగుబంగారంగా వెలుగొందుతున్నారన్నారు. అనారోగ్యానికి గురైన వారు సాహెబ్ వారి సన్నిదానంకు వస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే మనిషిలో ఉన్న భూతాలు తొలగిపోతాయన్నారు. ఉరుసు సందర్భంగా హజరత్ అల్లావలి సాహెబ్‌కు ప్రత్యేక ఫాతేహాల్ నిర్వహించినట్లు తెలిపారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించినట్లు తెలిపారు.

# 14నుండి20వరకు గ్రంధాలయ వారోత్సవాలు

**పత్తికొండ, నవంబరు 13, ప్రభాతవార్త :** ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంధాలయ అధికారి రాంకుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఆయా పాఠశాల్లో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14న బాలల దినోత్సవం, 15న సీనియర్ విద్యార్థులకు ఓటు విలువ, జూనియర్ విద్యార్థులకు సమాజంలో గ్రంధాలయాల పాత్రపై వ్యాసరచన పోటీలు, 16న సీనియర్ విద్యార్థులకు మన దేశ సంప్రదాయ పండుగలు, జూనియర్ విద్యార్థులకు ప్రకృతి అందాలు అనే అంశంపై చిత్రలేఖనం, 18న క్విజ్ పోటీలు, 20న వారోత్సవాల ముగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రంధాలయ వారోత్సవాలల్లో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# తాగుబోతులకు అడ్డాగా రాంజల పార్కు

**ఆదోని రూరల్, నవంబరు 13, ప్రభాతవార్త:**



తాగుబోతులకు అడ్డాగా రాంజల పార్కు మారిందని ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్ మండిపడ్డారు. సోమవారం రాంజల పార్కు పరిశీలనకు వెళ్లి అక్కడి అపరిశుభ్రతను చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంతమంతా ఖాళీ మద్యం బాటిళ్లు, కర్ణాటక మద్యం ప్యాకెట్లు, ప్లాస్టిక్ వ్యర్థాలతో చెత్తాచెదారం నిండి ఉండటంతో రాంజల పార్కు దుస్థితికి అధికారుల నిర్లక్ష్య వైఖరే కారణమని ఆరోపించారు. లక్షలమందికి తాగునీరు అందించే రాంజల చెరువు సమీపంలోనే అపరిశుభ్రత నెలకొనటం ప్రమాదకరమన్నారు. రాంజల పార్కులో తాగుబోతులు తాగి, తినేంత స్వేచ్ఛను మున్సిపల్ అధికారులే కల్పించారని ఎద్దేవ చేశారు. ఒకపక్క ప్రభుత్వం చెరువు సుందరీకరణకు కోట్లు కేటాయిస్తే మున్సిపల్ అధికారులు మాత్రం పార్కును అనధికార బార్ అండ్ రెస్టారెంట్‌గా మార్చేశారన్నారు. ఇప్పటికైనా రాంజల చెరువుకు కనీసం నలుగురు వాచ్‌మెన్‌లను నియమించి నిఘా ఉంచాలని అలాగే పార్కును శుభ్రం చేసి మొక్కలు నాటి అహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పాలని అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో శ్రమదానంతో రాంజల చెరువు పార్కును మరోసారి శుభ్రం చేసుకుంటామన్నారు. ఆదోని పురపాలక సంఘం అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆర్‌జెడికి ఫిర్యాదు చేయడానికి వెనుకాడబోమని నూర్ అహ్మద్ హెచ్చరించారు.

# ప్రజారక్షణ భేరికి తరలిరండి

**తుగ్గలి, నవంబరు 13, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఒక్కరు తరిమికొట్టాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరికి ప్రతిఒక్కరూ తరలి రావాలని కోరారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద పార్టీ బిజెపిని ఓడించాలని దానికి కొమ్ముకాస్తున్న పార్టీలను వ్యతిరేకించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిపాలిస్తున్న వైసిపి ప్రభుత్వం కూడా పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. ప్రజల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయన్నారు. ఎన్నికల ముందు ఒకలా ఎన్నికలు అయిపోయిన తర్వాత ఒకలా ప్రజలను పరిపాలిస్తున్నాయన్నారు. దీంతో విజయవాడలో జరుగనున్న ప్రజారక్షణ భేరి కార్యక్రమానికి ప్రతిఒక్కరు హాజరు కావాలని ఆయన కోరారు.

# నేటినుండి జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

**పెద్దకడబూరు, నవంబర్ 13, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన పెద్దకడబూరులో నేటినుండి 20వ తారీఖు వరకు 56వ జాతీయ గ్రంధాలయ వారోత ్సవాలునిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ ఆశాజ్యోతి సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం ఉదయం గ్రంధాలయంవారోత ్సవాల వేడుకలు ప్రారంభించిన అనంతరం బాలల దినోత ్సవ వేడుకలు నిర్వహించడం జరగుతుందని అలాగే వారోత ్సవాల్లో భాగంగా 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల జీవిత చరిత్ర స్మరణ, 17, 18న విద్యార్థులకు చిత్రలేఖన. వ్యాసరచన, క్విజ్, క్రీడాపోటీలు, 19న మహిళల దినోత ్సవం చివరి రోజైన 20వ తారీఖున వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేసి గ్రంధాలయ ముగింపు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత ్సవాలను జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో వారోత ్సవాలు జరుగుతాయన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# క్రీడాకారులకు చేయూత

**చాగలమర్రి, నవంబం13, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణానికి చెందిన బేస్‌బాల్ క్రీడాకారులు అబుబకార్, అలా ్తఫ్ జుబేర్, షాహిద్‌లు జాతీయ స్థాయి బేల్‌బాల్ పోటీలకు రాష్ట్ర జట్టు తరుపున పాల్గొనుటకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త చక్రంబీడీ ప్రొప్రైటర్ ముల్లా షబ్బీర్ అహమ్మద్ రూ.15వేల నగదును క్రీడాకారులకు అందజేసినట్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పీడీ దాదాపీర్ తెలిపారు. ఈ క్రీడాకారులకు ఈనెల 2వ తేదిన నెల్లూరు జిల్లా కసుమూరు నందు జరిగినటువంటి ఎంపిక పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఈనెల 23వ తేది నుంచి పంజాబ్ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఎంపికైన క్రీడాకారులను షబ్బీర్ అహమ్మద్ అభినందిస్తూ జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభకనబరిచి మన రాష్ట్రానికి, మన జిల్లాకు, మన గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, విజయం సాధించి పతకంతో తిరిగి రావాలిన ఆకాంక్షిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ దాదాపీర్, క్రీడాకారులు పాల్గొన్నారు.



## అధిక ధరలతో పేదలకు అందని ద్రాక్షగా మారిన టపాకాయలు

– పట్టిపట్టనట్లుగా వ్యవహరించిన అధికారులు



**బేతంచెర్ల,నవంబం13,ప్రభాతవార్త:** దీపావళి పండుగను చిన్నాపెద్దలు చెడు పై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా టపాకాయలు పేల్చుకుంటూ సరదాగా జరుపుకుంటారు.అయితే టపాకాయల దుకాణాదారులు సిండికేట్‌గా ఏర్పడి వారు నిర్ణయించిందే ధరగా వందలకు వందల రూపాయలు చెబుతుండడంతో పేదలకు అందనిద్రాక్షగా మారాయి.వీటిని నియంత్రణ చేయాల్సిన అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరించారని పలువురు ఆరోపించారు.దాదాపుగా చాలా ప్రభుత్వ శాఖలు ఈ టపాకాయల దుకాణాల ఏర్పాటు నుండి విక్రయాల వరకు అనేక స్థాయిల్లో చర్యలు తీసుకుని నిర్వాహకులకు పలు నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది.అయితే కేవలం బహిరంగ ప్రదేశం అని చెప్పుకునే మైదానంలో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేయడం తప్పా నిబంధనల మేరకు దుకాణాల సమీపంలో ఇసుక బకెట్లుకాని,ఫైరింజన్‌కాని అందుబాటులో ఉంచలేదు.దీనికి తోడు అన్నిశాఖల అధికారులకు తాము చేయాల్సింది చేశామని ఇష్టమొచ్చిన రీతిలో నిర్వాహకులు రూ.10లు అమ్మాల్సిన టపాకాయలను రూ.100లు వేసి విచ్చలవిడిగా విక్రయించడం జరిగింది.పలువురు ధరలు నియంత్రించాల్సిన అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లినా పట్టిపట్టనట్లు వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి.ఇకనైనా టపాకాయల విషయంలో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కఠినంగా వ్యవహరించాలని అలాగే సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ధరలను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

## మిరపలో ప్రస్తుతం తీసుకోవలిసిన సస్యరక్షణ చర్యలు



**గోనెగండ్ల నవంబరు 13 ప్రభాతవార్త :** మండలంలో సాగు చేసిన మిరప పంటలో ప్రస్తుతం తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు గురించి ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు యస్.మహమ్మద్ ఖాద్రి,గోనెగండ్ల మండల వ్యవసాయ అధికారిణి శ్రీమతి హేమలత వివరించారు.తామర పురుగులు,పచ్చ రబ్బరు పురుగు,కొంచెం బూడిద తెగులు గమనించడం జరిగింది.తామర మరియు పచ్చ రబ్బరు పురుగు కు ఫ్లక్సా మెటమైడ్ 16మిల్లీ,20 లీటర్ల పంపుకు కలిపి పిచికారి చేసుకోవాలి.ఈ పురుగు,తెగుళ్ల పూర్తి అదుపుకు బవేరియా',వర్టిసిలియం,సూడోమోనాస్ ఒక్కోటి 100 మిల్లీ 20 లీటర్ల పంపుకు కలిపి,అందులోనే ప్రతి పంపుకు 200గ్రాముల,బెల్లం కరిగించిన నీరు పోసి,ప్రతి రసాయన మందు స్ప్రే తర్వాత 4రోజులకు ఈ జీవ క్రిమి నాసనుల పిచికారి చేయాలని సూచించడం జరిగింది.

## యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామిని సతిసమేతంగా దర్శించుకున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి



**బనగానపల్లె రూరల్, నవంబం13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయాన్ని ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సతీసమేతంగా సోమవారం దర్శించుకున్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి దంపతులు ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి,చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,అర్చకులు వారికి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులచే శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలను,అభిషేకాలను ఆలయ అర్చకులు నిర్వహింపజేశారు.తదనంతరం ఆలయ ప్రాంగణంలో నందిమండపం నందు ఎమ్మెల్యే దంపతులను ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్‌రెడ్డి,చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు శాలువ,పూలమాలతో ఘనంగా సత్కరించారు.తదనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు వారికి అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ,లోకనాథ్ శర్మ,దేవుడు,సత్యనారాయణశర్మ,రాఘవేంద్రశర్మ,ఆలయ సిబ్బంది రమేష్‌బాబు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**వైభవంగా శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు పల్లకిసేవ :** సోమవారం సందర్భంగా యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామిఅమ్మవార్లకు ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకిసేవ నిర్వహించారు.ఈ మేరకు ప్రాతకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి పల్లకిలో ఉంచి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం పల్లకిసేవను వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ బాబు రావాలి



**చాగలమర్రి,నవంబం13,ప్రభాతవార్త:** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తిరిగి మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టాలని తెలుగుదేశం పార్టీరాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్ బాషా పేర్కొన్నారు. సోమవారం స్థానిక 2వ వార్డులోని 211వ బూత్‌లో నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినవెంటనే ఆడపడుచులకు జిల్లా వ్యాప్తంగా బస్సులో ఉచిత ప్రయాణం,18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు నెలకు రూ.1500లు,రైతులకు ఏడాదికి రూ.20వేలు,నిరుద్యోగ భృతి కింద రూ.3వేలు అందజేస్తామన్నారు.బాబు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెంది నిరుద్యోగులకు ఉద్యోగాలు,ప్రాజెక్టులు,పరిశ్రమలు తెచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు.పట్టణంలోని 19వ బూత్‌లో టీడీపీ నాయకులు,కార్యకర్తలు, భూమా అభిమానులు ఇంటింటికి వెళ్లి టీడీపీ ప్రభుత్వం వస్తే జరిగే మేలును ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ఉపాధ్యక్షులు ముల్లా షబుల్,క్లస్టర్ ఇన్‌చార్జ్ ముల్లా అజీమొహిద్దీన్,ప్రచార కార్యదర్శి ముల్లా గఫార్,ప్రధాన కార్యదర్శి ముల్లా అనిఫ్,టీడీపీ నాయకులు నూర్ బాషా,అబ్దుల్లా,జిలేబి షరీఫ్,బాషా,నరసింహ,నాగూర్ బాషా,ఉసేన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## జూపూడి క్షమాపణలు చెప్పడం పట్ల హర్షం

**ఆదోనిటౌన్, నవంబర్13, ప్రభాతవార్త;** జూపూడి ప్రభాకర్‌రావు బ్రాహ్మణులపైన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జూపూడి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ తాము నిరసనలు తెలియజేశామని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెల్లాల మధుసూదనశర్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ తాము చేపట్టిన నిరసనకు జూపూడి తగ్గి బ్రాహ్మణులకు క్షమాపణలు చెబుతానని ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇకపై బ్రాహ్మణులను తక్కువ చేసి మాట్లాడబోనని, ఇదే విషయంపై తనకు వ్యక్తిగతంగా వీడియో పంపించాడని చెప్పారు. సాధికారిక సభలో కూడా క్షమాపణలు బహిరంగంగా చెబుతానని జూపూడి ప్రభాకర్‌రావు తనకు చెప్పాడన్నారు. తమ నిరసనలు, డిమాండ్‌ను పత్రికల్లో వేసి పబ్లిష్ చేసినందుకు పత్రిక, మీడియా రంగాలకు వెల్లాల మధుసూదనశర్మ కృతజ్ఞతలు తెలియజేశారు.

## టోల్‌ప్లాజా కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**క్రిష్ణగిరి,నవంబర్13,ప్రభాతవార్త :** మండల పరిదిలోని అమకతాడు గ్రామసమీపంలో ఎన్.హెచ్44 జాతీయ రహదారిపై టోల్ ప్లాజా వద్ద సోమవారం రోజు కార్మికుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో టోల్‌ప్లాజా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశంలో చర్చించారు .దీపావళి పండుగకు బోనస్ ఇవ్వలేదన్నారు.ఇక్కడ ఎక్కువ రోజులు పనిచేస్తున్న వారికి పదోన్నతులు కల్పించాలని వారు డిమాండు చేశారు.వేతనాలు పెంచాలన్నారు. మాన్యాయబద్ధమైన సమస్యలను వెంటనే యజమాన్యం స్పందించి పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా కార్య దర్శి శివరాం,డోన్ పట్టణ అధ్యక్షులు నక్కి శ్రీకాంత్,రామాంజినేయులు,అమకతాడు టోల్‌ప్లాజా అధ్యక్షులు అయ్యరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడికల్ సద్గురు హుసేన్‌పీరా స్వాముల ఆరాధన



**వెల్దుర్తి,నవంబర్13,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తిలో సోమవారం అల్లిపీరాస్వాముల భజనమందిరంలో శ్రీ గుడికల్ సద్గురు హుసేన్‌పీరా స్వాముల ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేలాది భక్తుల సమక్షంలో ఆదివారం స్వామి వారి గంధమహోత్సవం పట్టణ పురవీధుల్లో ఊరేగింపు చేశారు.అదేవిధంగా సోమవారం ఆరాధన మహోత్సవం సద్గురు గాజి హుసేన్ పీరాస్వాముల అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ పరమత సహనం కల్గి ఉండాలన్నారు.నిరుపేదలను ఆదుకోవాలన్నారు.అన్నదానం చేయడం ఉత్తమం అన్నారు.ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులందరికి అన్నదానం ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మేఘనాథ్‌రెడ్డి,కె.నారాయణ,వెల్దుర్తి గురుకుల కమిటీ మేనేజర్ కామేశ్వరయ్య,ప్రధానకార్యదర్శులు గొట్ల ఓమేంద్రబాబు,గొట్ల శాంతమ్మ,ఉపకార్యదర్శులు గొట్ల శివ,ఎ.సి.పుల్లయ్య,జి.గురుప్రసాద్,కె.పెద్దమారెన్న తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలి



**హొళగుంద,నవంబరు 13,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని రక్తదాత ఎస్‌కె గిరి తెలిపారు. సోమవారం ఆదిత్య ఆసుపత్రిలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి రక్తదానం చేశారు. స్వచ్ఛంధంగా 24వసారి రక్తం ఇవ్వడం జరిగిందని ఎస్‌కె గిరి తెలిపారు. యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని ఆయన కోరారు. రక్తదానం చేసినందుకు కుటుంబ సభ్యులు ఎస్‌కె గిరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## లడ్డు ప్రసాదాల ట్రేల బహుకరణ



**శ్రీశైలంప్రాజేక్టు,నవంబర్13,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం నిర్వహిస్తున్న లడ్డు ప్రసాద తయారి విబాగానికి హైదరబాద్ వాస్తవ్యులు పి.సాయిబాబు మరియు ఎం.రవికుమార్‌లు ఇరువురు కలసి 14 స్టీల్ ట్రేలను అందజే సారు.వీటిని సహాయ కార్యనిర్వహణాదికారి మొహన్ సమక్షంలో దాతలు అందజేసారు. ఈ సందర్బంగా దాతలు మాట్లడుతూ లడ్డు ప్రసాదాల తయారీ సందర్బంలో వినియేగించేందుకు వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు.వీటి విలువ సుమారు రూ.2,94,000/-లు దాకా ఉంటుందని చెప్పారు.

## ఏపి మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**ఆదోని రూరల్,నవంబరు 13,ప్రభాతవార్త :** ఈ నెల 17,18,19వ తేదీల్లో నంద్యాలలో జరుగు ఏపి మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏపి మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ కొర్రపాటి జయమ్మ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబులు పిలుపునిచ్చారు. ఏపి మహిళా సమాఖ్య ఆద్వర్యంలో సోమవారం బోయగేరి నందు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మహిళలు,చిన్నారులు,దళితులు, మైనార్టీలపై జరిగే దాడులను నిరసిస్తూ నేరాల అదుపుకు ఉన్న చట్టాలను కఠినంగా శిక్షలు అమలు చేయాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా సిడి ట్రైల్స్ ద్వారా జరిపి విచారణ త్వరితగతిన శిక్షలు పడాలని డిమాండ్ చేశారు. నంద్యాలలో జరుగు రాష్ట్ర మహాసభలకు మహిళలను పెద్దఎత్తున సమీకరించి వేలాదిమందితో మహాప్రదర్శన జరుగుతుందని,500మంది మహిళలతో ప్రతినిధుల సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ మహాసభలకు ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె రామకృష్ణ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ,మండల కార్యదర్శులు సుదర్శన్,కల్లుబావి రాజు,ఏఐటియుసి పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు ఎంకన్న,జిల్లా సహాయ కార్యదర్శి ఒబి నాగరాజు,సిపిఐ నాయకులు హర్షద్, మెకానిక్ వలి,సోమన్న,మహిళా సమైఖ్య నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 'రాజకీయ లబ్దికోసమే మాజీ ఎమ్మెల్యే బీసీ ప్రయత్నం ..'



**కొలిమిగుండ్ల, నవంబరు 13, ప్రభాతవార్త :** ఎమ్మార్పీస్ కార్యకర్తలు, రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవను పార్టీలకు ఆపాదించి, రాజకీయ లబ్దికోసం ప్రయత్నించడం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దనరెడ్డి స్థాయికి తగదని ఎమ్మార్పీస్ జిల్లా నేత, సీనియర్ నాయకులు ఇరికిమాను నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం స్థానిక ఎమ్మార్పీస్ కార్యాలయంలో నాగేశ్వరరావు, ఇతర ఎమ్మార్పీస్ నాయకులు మాట్లాడుతూ గత 30సంవత్సరాలుగా మాన్యశ్రీ మందకృష్ణ నాయకత్వంలో ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో మాదిగ జాతి కోసం, వికలాంగుల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని, తమకు ఏ రాజకీయ పార్టీతో సంభంధం లేదని అన్నారు. మందా విజయ్ అనే వ్యక్తి ఎమ్మార్పీస్ కార్యాలయం నిర్మాణాన్ని అడ్డుకోవడానికి తీవ్ర ప్రయత్నం చేశాడని, చివరకు తనను, తన కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా లక్ష్యం చేసుకొని సోషల్ మీడియాలో దుష్ప్రచారానికి తెరలేపారని నాగేశ్వరరావు వాపోయారు. వ్యక్తిగత జీవితానికి, ముఖ్యంగా మహిళల పట్ల అనుచిత పోస్టులు పెట్టడంతో వారు మందా విజయ్‌ని అడగడానికి వెళ్లడంజరిగిందని, ఈ సందర్భంగా జరిగిన గొడవలో అతనిపై దాడి చేయడం జరిగిందన్నారు. దీనికి వైసీపీ పార్టీకి ఎటువంటి సంభంధం లేదని, తాము వైసీపీ పార్టీనే కాదని వివరణ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే బీసీ వివరాలు తెలుసుకోకుండా మాపై నిరాధారణ ఆరోపణలు చేయడం తగదన్నారు. మా ఎమ్మార్పీస్ కార్యాలయ నిర్మాణంలో టిడిపి, వైసీపీ, బిజెపి, ప్రజా సంఘాల నాయకులు సహకరించారని అన్నారు. 2004సంవత్సరంలో మా జాతి నాయకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారు మా కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేశారని అన్నారు. అన్ని అనుమతులతోనే కార్యాలయం నిర్మించుకోవడం జరిగిందని, దళితులు కార్యాలయం నిర్మించుకోవడం మాజీ ఎమ్మెల్యే బీసీకి ఇష్టం లేనట్లు వుందని నాగేశ్వరరావు అన్నారు. మాజాతి కోసం, హక్కుల కోసం, అభివృద్ధి కోసం వివిధ పార్టీల రాజకీయ నాయకుల దగ్గరికి వెళతామని, అంతమాత్రాన మాకు ఆపార్టీ ఆపాదించడం తగదన్నారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి 56వ గ్రంధాలయ వారోత్సవాలు

**కర్నూలు రూరల్,నవంబరు 13,ప్రభాతవార్త :** నేటి నుండి 20వరకు 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంధాలయ అధికారి జ్యోతిభాయ్ సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పౌర గ్రంధాలయ శాఖ మరియు జిల్లా గ్రంధాలయ సంస్థ కర్నూలు వారి ఆద్వర్యంలో ఈ వేడుకలు జరుగుతాయని తెలిపారు. ఏడు రోజుల వారోత్సవాన్ని ఒక వేడుకలా చేసుకోవాలన్నారు. ఈ నెల 14న బాలల దినోత్సవం,గ్రంధాలయ వేడుకలు ప్రారంభం,15న పుస్తక ప్రదర న,16న గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకొనుట,17న కవి సమ్మేళనాలు,సెమినర్లు,రచయితలు,సందేశాలు,18న చిత్రలేఖనం,వా ్యసరచన, 19న మహిళా సాధికారపై చర్చ,20న విద్యార్థులకు అవగాహన సదస్సు, ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున పాఠకులందరు పాల్గొని వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నేడు పల్లెదొడ్డిలో ఏపి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం



**దేవనకొండ,నవంబరు 13,ప్రభాతవార్త :** నేడు మండల పరిధిలోని పల్లెదొడ్డి గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున సోమవారం ప్రభాతవార్తకు తెలిపారు. పల్లెదొడ్డి సచివాలయ పరిధిలో ఏపికి జగనన్నే ఎందుకు కావాలి మరియు జగన్ పల్లెనిద్ర అనే కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జడ్‌పిటిసి,ఎంపిపి,వైస్ ఎంపిపిలు,సర్పంచ్‌లు,ఎంపిటిసి సభ్యులు,జేసిఎస్ మండల ఇంచార్ జ,కార్యకర్తలు,సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు,సచివాలయ కన్వినర్లు,గృహసారథులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

## చేతనైతే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప.. ఎమ్మెల్యేపై,నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు..!



**తుగ్గలి,నవంబరు 13,ప్రభాతవార్త :** చేతనైతే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప టిడిపి నాయకులు వారి కార్యకర్తల చేత ఎమ్మెల్యేపై,వైసిపి నాయకుడు జగన్నాథ్‌రెడ్డి గ్రామంలోని నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటని వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప,సచివాలయ కన్వినర్ గుంతా రఘు,వ్యవసాయ సలహా మండల కమిటీ చైర్మన్ సోమశేఖర్‌రెడ్డిలు తీవ్రంగా మండిపడ్డారు. ఇటీవల జొన్నగిరి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో అభివృద్ధి పనులు చేసేందుకు ముందుకు రావడంతో అదే గ్రామానికి చెందిన ఒక టిడిపి నాయకుడు మాల కులానికి చెందిన వారి కార్యకర్తల చేత గత 30ఏళ్లకుపైగా పంచాయతీ నిధులతో నిర్మించిన కాలువను మట్టితో పూడ్చేయించడం జరిగిందని తెలిపారు. అయితే కాలువలోని డ్రైనేజీ నీరు ఎటూపోక రోడ్డుపై దుర్వాసన వెదజల్లుతుండడంతో అదే కాలనీలోని మాల కులానికి చెందిన కొందరు వ్యక్తులు పంచాయతీ సెక్రటరీ గోపాల్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పంచాయతీ సెక్రటరీ గోపాల్ కాలువను మట్టితో పూడ్చివేసిన వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయితే వారు తమ పట్టా పొలంలో కాలువను నిర్మించి డ్రైనేజీ నీళ్ల వెళ్లడానికి వీలులేదంటూ వారు పంచాయతీ సెక్రటరీపై ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. అయితే పంచాయతీ సెక్రటరీ డ్రైనేజీ కాలువ గత కొద్ది సంవత్సరాలుగా పంచాయతీ నిధులతో నిర్మించారని ఇప్పుడు దానిని అడ్డుకోవడం సరైంది కాదని,డ్రైనేజీ నీటిని అడ్డుకోవడం వల్ల కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలపడం జరిగిందన్నారు. అయితే పంచాయతీ సెక్రటరీ వారికి తెలిపినప్పటికీ వారు వినకపోవడంతో పంచాయతీ సెక్రటరీ గోపాల్ జొన్నగిరి పోలీసులను ఆశ్రయించారు. అయితే ఎస్ఐ రామాంజనేయులు తన సిబ్బందితో వెళ్లి ఎస్‌సి కాలనీలో రోడ్డుపై నిల్చున్న డ్రైనేజీ నీటి వల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో కాలనీలోని ప్రజలు పంచాయతీ సెక్రటరీ ఫిర్యాదు మేరకు పూడ్చివేసినా కాలువను జెసిబి సహాయంతో తొలగించడం జరిగిందని తెలిపారు. అయితే డ్రైనేజీ సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఒక టిడిపి నాయకుడు కార్యకర్తల చేత తమ పట్టా పొలంలో డ్రైనేజీ నీరు వెళ్లడానికి వీల్లేదని,తాము పూడ్చివేసిన కాలువ మట్టిని తొలగిస్తే పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకుంటామని వారి చేత చెప్పించి దీనంతటికీ కారణం ఎమ్మెల్యే శ్రీదేవమ్మ,వైసిపి నాయకుడు జగన్నాథ్‌రెడ్డి గ్రామంలోని వైసిపి నాయకులని అన్యాయంగా చెప్పించడం సరికాదన్నారు. గ్రామంలోని ప్రజలు రోడ్డుపై ఆగి వున్న డ్రైనేజీతో ఇబ్బందులు పడుతుంటే అధికారులు వాటిని తొలగిస్తే అధికార పార్టీ ఎమ్మెల్యే, నాయకులపై,అధికారులపై ఒత్తిడి తెచ్చి చేయించారని రుద్దటం సిగ్గుచేటన్నారు. గ్రామంలో రాజకీయంగా ఎదుర్కొనలేక అభివృద్ధి పనులు అడ్డుకుంటూ టిడిపి నాయకులు రాబోయే రోజుల్లో తన మనుగడ కొనసాగదని వారి కార్యకర్తల చేత వేసిన ఎత్తుగడలే తప్ప ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కానీ నాయకులు కానీ అధికారులు కానీ ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదన్నారు. రాజకీయంగా తాము గ్రామంలో కనుమరుగయ్యామనే దురుద్దేశ్యంతో టిడిపి నేత వారి కార్యకర్తల చేత రాక్షసత్వానికి తెరలేపి శునకానందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో వర్గాల మధ్య చిచ్చుపెట్టి చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. వర్గాల మధ్య చిచ్చును పెట్టడం మానుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే వారికి గునపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తేరప్ప,పకీరప్ప,దివాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పుస్తకం..పఠనం..విజ్ఞానం..

### :-అరచేతిలో పుస్తక ప్రపంచం..

### :-విజ్ఞానానికి గ్రంధాలయాలు దేవాలయాలు..

### :- నేటి నుంచి జిల్లా గ్రంధాలయాల వారోత్సవాలు



**కోసిగి, నవంబరు 13, ప్రభాతవార్త :** "'పుస్తకాలు లేని ఇల్లు ఆత్మలేని దేహం వంటిది'..మనిషి జీవితంలో పుస్తక ప్రాధాన్యం ఏమిటో, ఆ పుస్తకాలను నిక్షిప్తపరిచే గ్రంథాలయాల పాత్ర ఏమిటో చెప్పేందుకు వేల ఏళ్ల కిందట తత్వవేత మార్కస్ సిసిరో అన్న ఈ ఒక్క మాట చాలు.. గ్రంధాలయం సామాజిక సంపద, ప్రజలందరి అనుభవాలను భద్రపరిచే జ్ఞాన భాండాగారం.. ఇంతటి విలువైన గ్రంధాలయాల పరిస్థితి ఏమిటి.. గ్రంథాలయాల ప్రాభవం ఎందుకు మసక బారుతోంది.."ఆధునిక జీవనంలో మానవుడు యంత్రంలో మారి రోజువారి కార్యక్రమాల్లోనే సమయం వెచ్చిస్తూ పుస్తక పఠనం పక్కకు పెడుతున్నాడు. పఠనానికి ఆధారమైన గ్రంధాలయాలను ప్రస్తుత ప్రభుత్వం ప్రొత్సాహిసూ కొత్త భవనాలను నిర్మించేందుకు ముందుకు వచ్చింది... దీంతో పుస్తకం ..పఠనం.. విజ్ఞానంగా మారింది".. మానవుడి విజ్ఞానానికి గ్రంధాలయాలు దేవాలయాల వంటివి...'పుస్తకానికి మించిన నేస్తం లేదు'..."పాత చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకాన్ని కొను"కోవాలనే మహానుభావుల సూక్తి ఇప్పటికి నెరవేరడం లేదు. ఒకప్పుడు అరచేతిలో పుస్తక ప్రపంచంగా ఉన్న గ్రంధాలయాలు నిర్వీర్యమవుతున్నాయి. నేటి ఆధునిక యుగంలో ఇంటర్నెట్(అంతర్జాలం) కారణంగా చాలామంది పుస్తక పఠనానికి దూరమవుతున్నారని చెప్పవచ్చు. గ్రంధాలయాలను పాలకులు పట్టించుకోకపోవడం వల్ల అందుబాటులో ఉన్న గ్రంధాలయాల నిర్వహణ కూడా ఇబ్బందిగా మారినట్లు తెలుస్తోంది. ఉన్న తక్కువ పాటి గ్రంధాలయాల్లో ఉద్యోగులు అధిక పని ఒత్తడితో అనేక ఇబ్బందులకు గురవుతూనే ఉన్నారు. ఫర్నీచర్, సిబ్బంది కొరత ఇప్పటికి తీరడం లేదు. ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ చట్టం రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు గ్రంధాలయాల సేవలు అందించేందుకు జిల్లాలో 1960లో 16 గ్రంధాలయాలతో మొదలయింది. 1969లో గ్రంధాలయ చట్టానికి మార్పు తెచ్చి అప్పటి వరకు ఉన్న లోకల్ లైబ్రరీ అథారిటి (స్థానిక గ్రంధాలయ సంస్థ) అన్న పేరును మార్చి జిల్లా గ్రంధాలయ సంస్థగా ఏర్పాటు చేశారు. 1969 నుంచి 1983వరకు 22 శాఖ గ్రంధాలయాలు, ఒక కేంద్ర గ్రంధాలయం నిర్వహించారు. 1986లో మండల వ్యవస్థ వచ్చిన తరువాత గ్రంధాలయాన్ని తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రంగా పేరు మార్చి జిల్లాలో అన్ని మండలాలను కలుపుతూ అదనంగా 44 శాఖ గ్రంధాలయాలు ఏర్పాటు చేశారు.

**గ్రంధాలయంలో సభ్యత్వం:** జిల్లాలోని గ్రంధాలయాల్లో దాదాపు 60 వేలు మంది సభ్యులుండగా, 13లక్షల 60వేలు పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు సమాచారం. ఇక కరూ ్నలు కేంద్రంలోని జిల్లా గ్రంధాలయంలో 20 వేలు మంది సభ్యులున్నట్లు తెలుస్తోంది. ఇందులో లక్షదాకా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని సంబందితశాఖ అధికారులు తెలుపుతున్నారు. శాఖ గ్రంధాలయాల్లో 55వేలు మంది సభ్యులుండగా, 3లక్షల 80వేలు పుస్తకాలు చదువరులకు సమీపంలో ఉన్నాయి.. ఇందులో పదివేల మంది పఠనం చేస్తున్నట్లు అంచనా.. జిల్లాలో 310 గ్రామ గ్రంధాలయాలుండగా, అందులో 19 వేలు పుస్తకాలు ఉన్నట్లు, 5వేల మంది ప్రతిరోజూ పుస్తక పఠనం చేస్తున్నట్లు సంస్థ అధికారుల ద్వారా తెలుస్తోంది.

**ఉద్యోగుల కొరత:** గత పదేళ్లతో పోలిస్తే రోజువారిగా పుస్తక పఠనం చేసేవారి సంఖ్య తగ్గినట్లు గ్రంధాలయాల్లో ఏర్పాటు చేసిన పేరు నమోదు రిజిస్టర్‌ల ద్వారా తెలుస్తోంది. కారణం సరైన ఉద్యోగులు లేకపోవడం, ఉన్న చోట ఇంచార్జిలు వ్యవహారించడం, సకాలంలో గ్రంధాలయాలు తెరవక పోవడం చాలా చోట్ల పోస్టులు ఖాళీగా ఉండడంతో పాఠకులు గ్రంధాలయాలకు రాలేకపోతున్నట్లు తెలుస్తోంది. అలాగే టైపిస్ట్‌లు, అటెండర్‌లు లేకపోవడం, వాచ్‌మెన్‌లు, ముఖ్యంగా లైబ్రేరియన్‌ల నియామకం చేపట్టకపోవడంతో ఉద్యోగుల కొరత తీవ్ర స్థాయిలో ఉందని చెప్పవచ్చు..

**లైబ్రరీలకు భవనాల పరిస్థితి అధ్వానం:** జిల్లాలో అనేక చోట్ల గ్రంధాలయాలు ప్రైవేట్ భవనాలలో నిర్వహిస్తున్నారు. సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాలలో ఈ గ్రంధాలయాలు కొనసాగుతున్నాయి..అయితే వీటి నిర్వహణకు సంబందించి భవన యాజమానులు ఏలాంటి శ్రద్ధ కనపరచక పోవడంతో పరిస్థితి అధ్వానంగా తయ్యారయింది. జిల్లా కేంద్రంతో పాటు మరో కొన్ని చోట్ల మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి... ప్రస్తుతం జిల్లాలో పలు ప్రాంతాల్లో నూతన భవనాల నిర్మాణం జరుగుతోంది..కాగా పలు ప్రాంతాల్లో ఇవి అద్దె భవనాల్లో కొనసాగుతుండడంతో పుస్తకాల నిర్వహణ సక్రమంగా ఉండక పోవడంతో పాఠకులు నిరాశతో గ్రంధాలయాలకు రాలేకపోతున్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో కేవలం ప్రతి సంవత్సరం నామ మాత్రంగా గ్రంధాలయాల వారోత్సవాలు నిర్వహిస్తూ శాఖ అధికారులు, పాలక వర్గం చేతులు దులుపుకుంటున్నారు. విజ్ఞానాన్ని అందించే దేవాలయాలు ఇలా నిర్వీర్యం అవుతున్నా పాలక వర్గం ఏమాత్రం చర్యలు తీసుకోక పోవడం దురదృష్టకరమని పాఠక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**నేటి నుంచి గ్రంధాలయాల వారోత్సవాలు:** 56వ జాతీయ గ్రంధాలయాల వారోత్సవాలను జిల్లాలోని అనేక గ్రంధాలయాల్లో నవంబరు 14 నుంచి 20వ తేది వరకు నిర్వహిస్తున్నారు.. విద్యా విధానాన్ని పెంపొందించే విధంగా విద్యార్థులకు పలు పోటీలను నిర్వహిస్తారు...ఈ వారోత్సవాల్లో వారం రోజుల పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు..అలాగే జిల్లా స్థాయిలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, వకృత్వ పోటీలతో పాటు, పలు విద్యా విషయ పరిజ్ఞాన పోటీలను నిర్వహించి చివరి రోజున వారోత్సవాల ముగింపు వేడుకల్లో పలువురు అధికారులు ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేస్తారు..

